విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 10, మే 2025 | 8 పేజీలు

గ్రూప్-1 పరీక్షలకు 607 మంది హాజరు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈపరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 607 (66.63 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్ -1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకు గాను 607 అభ్యర్థులు హాజరయ్యారని వెరసి మొత్తం 66.63 శాతం హాజరయ్యారని, 304 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు, వేసవి దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

ఉగ్రవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ఇస్కఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుంగ శ్రీధరరావు
- నాజీ ఉన్మాదంపై రష్యా విజయానికి 80 ఏళ్లు
- గంధంనేని శివయ్య భవన్ లైబ్రరీలో ఇస్కఫ్ తిరుపతి జిల్లా సమితి డి.రామచంద్రయ్య అధ్యక్షతన సమావేశం

- వార్త మెయిన్‌లో

భూగర్భ జలాల పెంపునకు చర్యలు

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-కుప్పం: జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి శుక్రవారం చేసిన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కుప్పం నియోజక వర్గం గుడిపల్లి మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకొంటున్న చర్యలపై గుడిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్‌డబ్ల్యూఎస్, ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా

-2లో

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఈనెల 12 నుండి 20 వరకు జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ రాత పరీక్షలకు సంబంధంచిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులతో జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ నిర్వహణపై సమీక్ష నిర్వహించిన డిఆర్ఓ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉ. 9 నుండి మ 12 వరకు, రెండవ సంవత్సరం విద్యార్థులకు మ 2.30 నుండి సా. 05.30 వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు 64 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని 30,182 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ముగ్గురు డిప్యూటీ తహశీల్దార్ లు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు తోపాటు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగినదని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ఐఓ, అధికారులు, పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్ర వారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్ తో కలిసి వర్చువల్ విధానంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి సంబంధిత మండలాల తాహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, ఏపీఐఐసీ అభివృద్ధి పనులు పలు ఇండస్ట్రియల్ కారిడార్‌కు సంబంధించిన భూసేకరణ, సిబిఐసి, విసి. ఐసి,

-2లో

ఉగ్రవాదం అంతానికి సిపిఎం సహకరిస్తుంది

- ఉద్రిక్తతల నివారణకు చర్యలు చేపట్టాలి
- సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ

- వార్త మెయిన్‌లో

'రైతులకు టమాటా చేదు'

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలోని రైతులకు నష్టాల గ్రహణం పట్టింది, ఏ పంట వేసిన నష్టాలను చవిచూస్తున్నారు. దీని వలన మనస్తైర్యాన్ని కోల్పోయి బాగా బాధను గుండెల్లో నింపు కుంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రావట్లేదు చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం నుండి బీన్స్, బంగాళాదుంప, టమాటో, వంకాయలు, బీరకాయలు వంటి కూరగాయలను పండిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి ధరలు పెరగడం మినహాయిస్తే సంవత్సరం మొత్తంలో ఆదాయం శూన్యమని రైతులు తెలియజేస్తున్నారు. ఈసారి టమోటా రైతు ధరలు రాక ఆర్థికంగా నిలుదొక్కుకోలేక, అప్పుల బాధ తప్పట్లేదు అని తెలియజేస్తున్నారు. బాక్స్ టమోటో 40

జలాల పెంపునకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి) కలెక్టర్ మాట్లాడుతూ.... గుడిపల్లి మండలంలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ అవసరమైన చోట బోర్లు వేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను, ఎంపీడీఓను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాలు నీటి మట్టం నకు సంబంధించి గుడిపల్లి మండలం చివరి స్థానం లో కలదని, ఇందుకు శాశ్వత పరిష్కారం కోసం ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో చెరువులను బలోపేతం చేయడం, పూడిక తీత పనులు చేపట్టడం, చెరువుల అను సంధానం పనుల చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను ఎంపీడిఓ ఇరిగేషన్ అధికారులు, ఏపిఓ కలిసి సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలని ఆదేశించారు. డ్రైనేజ్ కాలువల నిర్మాణమునకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా చెరువులను నింపే విషయాన్ని పరిశీలించాలని రైతులు కోరగా హెచ్ ఎన్ ఎస్ ఎస్, ఇరిగేషన్ అధికారులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పురుషోత్తం, ఎంపిడిఓ రాధాకృష్ణ సంబంధిత అధికారులు, తెదేపా నేతలు బాబు నాయుడు, బేటప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) భూములు, ఏడిబి రోడ్లు పనులు, వాటర్ పైపు లైన్లు తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, ఏపీఐఐసీ, ఆర్అండ్ బి శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శివకుమార్, ఆర్అండ్ బి ఎస్ఈ మధుసూదన్ రావు, సంబంధిత మండలాల తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు.

తోటి రాజయ్య భౌతికకాయానికి నివాళి

విశాలాంధ్ర-పుత్తూరు: ఉమ్మడి జిల్లా క్రియా శీలా కార్యదర్శి టి రాకేష్ కిరణ్, సత్యవేడు నియోజకవర్గంలోని పలు మండలాల్లో నిత్యం తిరుగుతూ ప్రజా సమస్యలపై ముందుకు వెళుతున్నారు. నారాయణవనం మండలం, దిగువ కనకంపాలెం దళిత వాడ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు టీ రాజయ్య గత 20 రోజులు క్రితం వడదెబ్బ గురి కావడంతో నగరి ఏరియా హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం కోసం చికిత్స పొంది ఆయన ఆరోగ్యం కుదుటపడింది అనంతరం గురువారం ఉదయం తన స్వయ గ్రామం నందు వారి కుటుంబం సభ్యులను పరామర్శించారు. రాజయ్య తను కుమారుడు గోవింద్, స్వామిని రిటైర్డ్ జడ్జి దొరస్వామి. తండ్రికి తగ్గట్టు తనయుడు ఉమ్మడి జిల్లా వైస్సార్సీపీ పార్టీలో క్రియా శీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ ఆయన వారికి ఆర్థికంగా సహాయం దహన కార్యక్రమాలకి అందించారు అలాగే పలు సేవలు కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా తాము ఆదుకుటుందని రాకేష్ కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జ్ టీ. దొరస్వామి, సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ నూక తోటి రాజేష్ ఎంపీపీ దివాకర్ మండల కన్వీనర్ సొరకాయలు ఎంపీటీసీ లో గ్రామ సర్పంచ్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు నేతలు పాల్గొన్నారు...ఈ కార్యక్రమం లో అశోక్, ప్రసాద్ పిజీ బాబు, మంజునాథ్ సర్పంచ్ మురళి, వాసు, విశాక్, డేవిడ్, మహేష్. రాజు గోపాల్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో తెప్పోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: వైఎస్సార్ కడప జిల్లా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 10 నుండి 12వ తేదీ వరకు తెప్పోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఆలయ పుష్కరిణిలో మూడు రోజుల పాటు సాయంత్రం వేళ తెప్పలపై విహరించనున్నారు. స్వామి, అమ్మవారు మొదటి రోజు మూడు చుట్లు, రెండో రోజు ఐదు చుట్లు, చివరి రోజు ఏడు చుట్లు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ సాయంత్రం భక్తి సంగీత కచేరి, హరికథాగానం, కోలాటాలు నిర్వహించనున్నారు.

బాల్యవివాహాలపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయం అంగన్వాడీ కేంద్రంలో కిశోర్వికాసం వేసవి సెలవులు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీవో మాట్లాడుతూ బాల్యవివాహాలను ఆరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం అంగన్వాడీ సిబ్బంది పై ఉందన్నారు. అలాగే గ్రామాల్లో బాల్య వివహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ఐసీడీఎస్ అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అదే విధంగా బాల్య వివాహాలని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, అలాగే 181, 100 నంబర్లపై కూడా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకులు ఇందిరా, శామిని, ఇహిళా పోలీసులు, అంగన్వాడీ సిబ్బంది. ఆశావర్కర్లు పలువురు పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర-పలమనేరు: నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని హజరత్ బిస్మిల్లా షాఖాదరి 60వ ఉరుసు మహోత్సవానికి విచ్చేయాలని నిర్వాహకులు శుక్రవారం ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని కలసి ఆహ్వానించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిసి సన్మానించిన దర్గా కమిటీ సభ్యులు శుక్రవారం రాత్రి గంధం మెరవిని, 10వ తేదీ శనివారం జరగనున్న ఖవ్వాలి కార్యక్రమాలకు విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు అజ్గర్, షబ్బీర్, సిద్ధూ, ఖాదర్, ఆజాద్, అబ్బు, రియాజ్, తబ్రేజ్ తదితరులున్నారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా బుగ్గోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శుక్రవారం బుగ్గోత్సవం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవంలో మొదటిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి విశ్వరూప దర్శనం కల్పించారు. అనంతరం శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని బుగ్గ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని వేంచేపు చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు ఉభయనాంచారులతో కలసి శ్రీవారి ఊంజల్ సేవ, అనంతరం బుగ్గ వద్దకు ఊరేగింపుగా వచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ మహలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి, ఇతర అధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తిరుమలలో భద్రతా దళాల తనిఖీలు

విశాలాంధ్ర-తిరుపతి: భారతదేశం, పాకిస్తాన్ మధ్య యుద్ధవాతావరణం నెలకొనివున్న నేపథ్యంలో శుక్రవారం తిరుమలలో ఏరియా డామినేషన్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా 130 మంది ఆక్టోపస్, పోలీసు, నిఘా మరియు భద్రత విభాగం, బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాల అధికారులు, సిబ్బంది నాలుగు బృందాలుగా విడిపోయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్-పాక్ వార్ నేపథ్యంలో భక్తుల్లో ధైర్యాన్ని నింపేలా ముందస్తు జాగ్రత్తగా ఏరియా డామినేషన్ నిర్వహించి తిరుమలలో శ్రీవారి ఆలయం, కాటేజీలు, బస్టాండ్ వంటి రద్దీ ప్రాతాల్లో తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించడంతో పాటు బ్యాగులను క్షుణ్ణంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి విజయకుమార్ మాట్లాడుతూ, తిరుమలలో ఇప్పటి నుండి ప్రతిరోజు తిరుమల తిరుపతి దేవస్థానాల భద్రతా వ్యవస్థ ఎంత అప్రమత్తంగా వుందో దుండగులకు ఒక హెచ్చరిక లాగా, స్వామి వారి భక్తులకు భరోసా లాగా సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో ఆక్టోపస్, పోలీస్, టిటిడి నిఘా మరియు భద్రత సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. ఏరియా డామినేషన్ భద్రత సిబ్బంది నాలుగు గ్రూపులుగా విడిపోయి సిఆర్ఓ మరియు ఆర్ టిసి బస్టాండ్, శ్రీవారి ఆలయం, నందకం పరిసర ప్రాంతాలు, ఎంబిసి మరియు శ్రీవారి మెట్టు తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ప్రతిరోజు తిరుమలకు వచ్చే వాహనాలు, మఠాలు, అతిథి గృహాలు, స్థానిక నివాస ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విజిఓ సురేంద్ర, ఆక్టోపస్ డిఎస్పి విశ్వనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హజ్రత్ బిస్మిల్లా షాఖాద్రి ఉర్సు మహోత్సవం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని హజ్రత్ బిస్మిల్లా షాఖాద్రి ఉర్సు మహోత్సవం జరుగుతున్నది. ఈనెల తొమ్మిదవ తారీకు శుక్రవారం రాత్రి సుందల్ శనివారం రాత్రి ఉర్సు మహోత్సవం కవాలి జరుపబడును అని కమిటీ పెద్దలు తెలియజేశారు. కావాలి సిమ్రాన్ తాజ్ తబ్రీజ్ అలీ పాడనున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని జడ్పీ హైస్కూల్ రోడ్ లో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించారు. భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మునిసిపాలిటీ 22వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు పులుకొల్లు రామారావు నాయుడు మనవడు చెంచు వినీత్ వివాహ రిసెప్షన్ కార్యక్రమమును వెంకటగిరి పట్టణంలోని మదర్ అకాడమీ స్కూల్ పక్కన ఉన్న ఎస్ ఆర్ గార్డెన్స్ నందు రిసెప్షన్ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని వధూవరులను (చెంచు వినీత్, ఖ్యాతి) వైయస్సార్సీపి వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆశీర్వదించారు. వారి వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భారత సైన్యానికి అండగా నిలుద్దాం

వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-వెంకటగిరి: ఆపరేషన్ సిందూర్ పై వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. పహల్గాంలో ఉగ్ర దాడి ఘటనకు ప్రతిస్పందనగా భారత రక్షణ దళాలు పాకిస్తాన్ పై ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడం మన సైన్యం సరైన నిర్ణయమని, ఇలాంటి సమయంలో దేశ సార్వభౌమత్వాన్ని, దేశ ప్రజలను రక్షించడానికి సైన్యం చేస్తున్న పోరాటంలో మనమంతా అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. తన తండ్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కి తమ కుటుంబంలో ఒకరిని భారత సైన్యంలో పంపాలనే ఆకాంక్ష ఉండేదని, కానీ ఎందుకో అది నెరవేరలేదన్నారు. ఈ సందర్భంగా ఆయన స్మృతులను స్మరించుకోవడం సందర్భోచితంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం కొటాల పంచాయతీలో శుక్రవారం ఎంఎల్ఏ పులివర్తి నాని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే నానికి మండల అధికారులు కూటమి ప్రభుత్వ నాయకులు ఘనస్వాగతం పలికారు. కొటాల గ్రామపంచాయతీలోని గుర్రప్పగారి పల్లి, బందర్లపల్లి, కొటాల మాదిగవాడ గ్రామాలలో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులను నాని ప్రారంభించారు. పంచాయతీ పరిధిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, పైపు కల్వర్టు, సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలలోని శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నాని తెలిపారు. గ్రామపంచాయతీలో అద్దె భవనంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, సిబ్బందిని ఆదేశించారు. కొటాల పి. హెచ్.సిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆశా వర్కర్ల సేవలు మరువలేమని మీకు ఏ సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని నేను ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఏదైనా సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే గ్రామంలో బోరు వేసి త్రాగునీరు బోరు మోటర్ ప్రారంభించారు. నూతన కల్వర్టుకు భూమి పూజ నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వర్షాకాల సమయంలో ఐతేపల్లి – రంగంపేట మార్గమధ్యంలో కొటాల పంచాయతీ పరిధిలోని కల్వర్టు కొట్టుకుపోయింది. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారులకు గత పాలకులకు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు నానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: నగరంలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. నగరంలోని కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద, కరకంబాడి మార్గంలోని సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద, రామానుజ కూడలి నుండి శంకరం బాడి కూడలి వరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను స్మార్ట్ సిటీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువల వలన ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే గరుడ వారధి డివైడర్ల మధ్యలో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని, అలాగే పూల మొక్కలు కూడా ఎక్కువగా నాటి సుందరంగా ఉండేలా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, ఆఫ్కన్స్, ఏఈకాం ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం కూరగాయల మార్కెట్ వద్ద శుక్రవారం ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభకు సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనమాల గురవయ్య మాట్లాడుతూ... ఈ నెల 15నుంచి 18వ తేదీ వరకు తిరుపతిలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జరుగుతాయన్నారు. దేశం నలుమూలల నుంచి ఈ సభకు కార్యకర్తలు వస్తారన్నారు. శ్రీకాళహస్తి ప్రాంతం నుంచి కూడా ఈ సభకు యువత తరలి రావాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రొడ్డ గోపి, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, ప్రజానాట్యమండలి అధ్యక్షురాలు చారులత, మురళి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం రాజమండ్రి సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, స్థానిక టీడీపీ నేతలు ఈయనకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-వెంకటగిరి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో నేదురుమల్లి అభిమానులు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం ఎన్జేఆర్ చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక త్రిభుని సెంటర్ లోని దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారువెంకటగిరి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు , వైద్యులు డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతానికి దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఎంతో చేశారని, దానికి కొనసాగింపుగా మరింత సేవలు అందించేందుకు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని మనకు అండగా ఆయనే పంపారని తాను భావిస్తున్నట్లు తెలిపారు. వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ చిట్టేటి హరికృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా పనిచేయడంతో పాటు అన్ని చట్టసభల్లో సేవలందించిన ఘనత నేదురుమల్లి జనార్దన్ రెడ్డికి దక్కిందని కొనియాడారు. జనార్దన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తున్న నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు అండగా ఉండి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పద్మశాలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో నాయకులకు రాజకీయ ఓనమాలు దిద్దించి, తనదైన ముద్ర తో దశాబ్దాల కాలంగా జిల్లా రాజకీయాలను శాసించిన పెద్దాయనగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నేదురుమల్లి జనార్దన్ రెడ్డి గుర్తుండిపోతారని తెలిపారు. రాజకీయంగా తన అభ్యున్నతికి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అందించిన సహకారం మరువలేనన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సేతురాశి బాలయ్య మాట్లాడుతూ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మల హయాంలో తొమ్మిదవ బెటాలియన్, పెట్లూరు నిమ్మచిని పరిశోధన కేంద్రం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్, గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాల, వెంకటగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రోడ్లు, పంచాయతీ స్థాయి నుంచి వెంకటగిరిని మున్సిపాలిటీ చేయడం, రాబోయే రెండు దశాబ్దాల కాలంలో పెరగనున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని భారీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం వంటి చిరస్థాయిగా గుర్తుండిపోయే అభివృద్ధి పనులు చేసి వెంకటగిరి నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారన్నారు.

సీఎంగా చంద్రబాబు ఉంటేనే కంపెనీలు క్యూ కడతాయి

డీఎస్సీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిత్తూరు: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉంటే రాష్ట్రంలో కంపెనీలు ఏర్పాటుకు క్యూ కడతాయని, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు చంద్రబాబు పేరు ఒక బ్రాండ్ అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరంలో మిట్టూరు లోని కుట్టి కోచింగ్ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన డీఎస్సీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. చిత్తూరులో డిఎస్సీ అభ్యర్థులకు ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు విన్నవించి చిత్తూరు నగరంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాంఘిక, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కుట్టి కోచింగ్ సెంటర్ ద్వారా అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ఫలితంగా భారీగా కంపెనీలు వస్తున్నాయని, శ్రీ సిటీలో నిన్ననే ఎల్జీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారని, భవిష్యత్తులో చిత్తూరు జిల్లా యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చంద్ర ప్రకాష్, చిట్టిబాబు, అట్లూరి శ్రీనివాసులు, కుట్టి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత సైన్యానికి అండగా నిలుద్దాం

-తలపా దామోదరరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పాకిస్తాన్ ఉగ్రవాదంపై పోరు జరుపుతున్న భారత సైన్యానికి దేశ ప్రజలందరూ అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైన్యం విజయం కాంక్షిస్తూ శుక్రవారం రేణిగుంట మండలం వెదల్లచెరువు వద్ద ఉన్న ఆలయంలో ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలపా దామోదరరెడ్డి మాట్లాడుతూ... పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రమూకలపై భారత్ జవానులు వీరోచితంగా పోరాటం చేస్తున్నారన్నారు. ఇటువంటి సమయంలో భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకుతోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పుష్పగిరి మఠం నందు గురు సంక్రమణ పరిహార హెూమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని తేరువీధిలో గల పుష్పగిరి మఠంలో ఈ నెల 11వ తేదీన గురు సంక్రమణ పరిహార హెూమం నిర్వహిస్తున్నారు. శ్రీశివ శక్తి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ పూజాది కార్యక్రమాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రహాల్లో పంచమ గ్రహమైన బృహస్పతి వృషభరాశి నుండి మిథునరాశి లోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఈ శాంతి హెూమ పూజలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతియేటా బృహస్పతి ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రవేశించే సమయంలో ఈ పరిహార, శాంతి హెూమ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్న ఈ పూజల్లో భక్తులు పాల్గొని గురువు కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ హెూమాది పూజా కార్యక్రమాలు సాగుతాయన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.

శ్రీ భక్త కన్నప్ప హాస్పిటల్‌కు డిజిటల్ విజన్ డ్రం వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీ భక్త కన్నప్ప ఉచిత కంటి హాస్పిటల్‌కు డిజిటల్ విజన్ డ్రంను ఓ భక్తుడు విరాళంగా అందించాడు. శ్రీ శుక బ్రహ్మాశ్రమం నందు త్రినేత్ర వైద్యాలయ ట్రస్ట్ వారిచే నడుపబడుతున్న శ్రీ భక్త కన్నప్ప ఉచిత కంటి హాస్పిటల్‌కు శుక్రవారం డిజిటల్ విజన్ డ్రంను మంగిరెడ్డి కుమారుడు జశ్వంత్ విరాళంగా అందించారు. అనంతరం దానిని ప్రముఖులు, దాత చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే ఆపరేషన్ అయిన పేషంట్లకు ఉచిత మెడిసిన్ పంపిణీని విష్ణు బెరియం ప్రైవేట్ లిమిటెడ్ ఊరందూరు కంపెనీ హెచ్ఆర్ అండ్ అడ్మిన్ ఏజీఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుందర్ రామ్ రెడ్డి, పేట జనార్దన్, కుమారస్వామి, బికెఐఎస్, హాస్పిటల్ కోఆర్డినేటర్ దొరస్వామి, హాస్పిటల్ స్టాఫ్, నర్సులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-చిత్తూరు: నగరంలో జరగనున్న గంగమ్మ జాతరల సందర్భంగా ఏర్పాట్లు మెరుగ్గా చేయాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ నగరంలో గంగమ్మ జాతరలో జరిగే బజారు వీధి, గిరింపేట, సంతపేట, మురకంబట్టు, పంచాలిపురం, కొంగారెడ్డిపల్లి, కట్టమంచి, దొడ్డిపల్లి ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జాతర జరిగే పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంచాలని, జాతర జరిగే రోజుల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా సిబ్బందిని షిఫ్టులవారీగా కేటాయించాలన్నారు. భక్తుల సమర్పించే అంబలిని ఎప్పటికప్పుడు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు తాగునీటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. బారికేటింగ్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకొని అధికారులు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా. లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

నేదురుమల్లికి ఘన నివాళి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి లోని నేదురుమల్లి బంగ్లా నందు మరియు త్రిభువని సెంటర్ దివంగత కీ.శే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు మస్తాన్ యాదవ్ మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు, నేదురుమల్లి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పాతాళ స్వయంభు వినాయక స్వామి దేవస్థానమునకు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-పూతలపట్టు: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం గ్రామపంచాయతీలో వెలిసి ఉన్న శ్రీ పాతాళ స్వయంభు వినాయక స్వామి దేవస్థానము నందు శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు దేవదాయ శాఖ అధికారులు విద్యుత్ బిల్లు చెల్లించలేదని విద్యుత్ సరఫరా తీసివేయడం జరిగింది. ఈ విషయంపైన విద్యుత్ అధికారులతో నేను మాట్లాడగా ఏఈ, డిఈ, ఏడి ఎవరితో మాట్లాడిన విద్యుత్ బిల్లు చెల్లించేంతవరకు దేవస్థానానికి కరెంటు ఇవ్వడము కుదరదని తేల్చి చెప్పడం జరిగినది. ఈ విషయాన్ని దేవదాయ శాఖ చిత్తూరు జిల్లా శాఖ అధికారులతో నేను ప్రస్తావించగా అది చైర్మన్ పరిధిలో వస్తాది మాకు ఎటువంటి సంబంధం లేదు అని వారు తెలుపబడినది. మనం ఎంత దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నాము చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఎంత దౌర్భాగ్య స్థితిలో అధికారులు ఇంత నిర్లక్ష్యం వహించడం మంచిదేనా రాత్రి అయినా వదలకుండా శ్రీ పాతాళ వినాయక స్వామి దేవస్థానాన్ని కరెంటు తెప్పించి ఇప్పుడే ఇంటికి చేరుకున్నాం ఎందుకు నాకు సహకరించిన పూతల పట్టు శాసనసభ్యులు డాక్టర్ కె.మురళీమోహన్‌కి సహకరించినందుకు ధన్యవాదాలు ఇలానే ఇంకెక్కడైనా ఎవరైనా దేవాలయానికి కరెంటు బిల్లు కట్టలేదని లైన్ కట్ చేస్తే కచ్చితంగా ఆ దేవాలయానికి మనం కరెంటు ఇచ్చి మన ఇంటి దగ్గర నిద్ర పోవాలి మనం సంకల్పం తీసుకొని కార్యక్రమం చేయించుకుని తర్వాతనే ఇంటికి రావాలని మన యొక్క హక్కు మా యొక్క బాధ్యత అని తెలియజేశారు.

కిశోరి వికాసంపై బాలికలకు అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఎల్లంపల్లి గిరిజన కాలనీ, జగ్గరాజు పల్లి అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర్ బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కిషోర్ వికాసం సమ్మర్ స్పెషల్ వేసవి శిక్షణ శిబిరం కార్యాచరణ క్యాలెండర్ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో యుక్త వయసు గల కౌమార దశలో ఉన్న బాలికలకు ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ కౌమార దశలో యుక్త వయసు గల పిల్లలు అంగనవాడి పరిధిలోని గ్రామంలోని వారిని గుర్తించి శారీరక మార్పులు మానసిక వికాసం గురించి వివరించారు. మహిళా సంక్షేమ కార్యదర్శి లు గీతా, మాధురి, రేణుక మాట్లాడుతూ యుక్త వయసు గల అమ్మాయిలు ఆత్మ సంరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సైబర్ నేరాలు, సెల్ఫోన్ ద్వారా అపరిచిత వ్యక్తులతో సంభాషణలు చేయకూడదని, అందువల్ల ఏర్పడే దుష్పరిణామాలు వివరించారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ బాల కార్మికుల వ్యవస్థ, బాలల అక్రమ రవాణా సమస్యలపై వివరించారు. ఆరోగ్య సిబ్బంది చిత్ర ప్రదర్శన ద్వారా కౌమారదశలో ఏర్పడే శారీరక మార్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు, పోలమ్మ, బుజ్జమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

డిహెచ్ఎంఓ వెంకటగిరి ప్రభుత్వ హాస్పిటల్‌లో పరిశీలించాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపల్ 14 వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య వెంకటగిరి నియోజక వర్గ వై.యస్.ఆర్.సి.పి. సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి మున్సిపాలిటి పరిధిలో గల సి.హెచ్.సి. (గవర్నమెంట్ ఆసుపత్రి) నందు జరిగిన దివ్యాంగుల సదరం క్యాంపు సందర్శించడం జరిగినది. క్యాంపునకు వచ్చిన డాక్టర్ ప్రజలతో సరిగా స్పందించపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ ఇందులో బాగంగా ప్రజల దగ్గర నుండి వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకున్నాను. క్యాంపు సరిగా నిర్వహించలేదు అని ప్రజలు తెలిపారు. అదే విధముగా బంగారుపేట గవర్నమెంట్ ఆసుపత్రి కూడా సందర్శించడం జరిగినది. అక్కడ ఆసుపత్రిలో రోగులు ఒక్కరు కూడా లేరు,10 బెడ్ లు ఉన్నాయి అయితే ఒక్క రోగి మాత్రమే ఉన్నారు. సదరు ఆసుపత్రులను జిల్లా డి.ఎం. హెచ్. ఓ. పరిశీలించవలసినదిగా కోరుతున్నాను.

రైతులకు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు పంపిణీ

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా యాంత్రికరణ పనిముట్లు అందజేస్తున్న కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్యఅతిథిగా విచ్చేసి శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో రైతులకు సబ్సిడీ ద్వారా యాంత్రికరణ పనిముట్లను అందించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానిని మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గత వైసిపి ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో వ్యవసాయ శాఖను, రైతులను గాలికి వదిలేశారని కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా మండలంలోని రైతులందరికీ పనిముట్లు పంపిణీ, పశువుల దాణా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చంద్రగిరి మండలంలో మినీ గోకులాలు 483 ధరఖాస్తు చేయగా 103 మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. చంద్రగిరి మండలంలో సుమారు 2లక్షల 65 వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు పనిముట్లు పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీలో ప్రస్తావించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెనాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్లు రైతులకు వివరించారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టాలను దృష్టిలో ఉంచుకొని చంద్రగిరి మండలంలోని 15మంది రైతులకు సబ్సిడీ రూపంలో 15 వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసినట్టు తెలిపినారు. రైతు కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని కొనియాడారు.నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని రైతుల కష్టాలు నాకు తెలుసని ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగించాలని రైతులకు పిలుపు నిచ్చారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పాడి రైతుల కష్టాలు తెలుసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో మరో ముందు అడుగు వేసి సబ్సిడీతో పశువుల దానాను రైతులకు అందిస్తున్నట్లు. చంద్రగిరి మండలంలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 370 పశువుల దాణా బ్యాగ్ లను మంజూరు చేసింది. పశువుల దాణా 50 కేజీల బస్తా ధర 1100 రూపాయలు కాగా ప్రభుత్వం రాయితీ సబ్సిడీ పోను రైతులకు 555 రూపాయలకు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ నెలాఖరిలో అన్నదాత సుఖీభవ 20,000 రూపాయల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల సదనం మంజూరు

నిర్వహణ కొరకు స్వచ్ఛంధ సంస్థల నుండి ప్రతిపాదనకు ఆహ్వానం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లా నందు ఉన్న స్వచ్ఛంధ సేవా సంస్థలకు (ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం నడప బడుచున్న నిర్వాహకులకు) మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యములో ఉన్నటువంటి బాల సదనం, సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా ప్రత్యేక అవసరాలు గల బాలికల కోసం మంజూరు చేయటం జరిగినదని తిరుపతి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి ఎస్.వసంతాభాయి తెలిపారు. కావున ప్రత్యేక్య అవసరాలు గల పిల్లల ఆలనా, పాలనా చేసుకొనుటకు, హెూమ్ ను నిర్వహించుటకు అనుభవము, ఆసక్తి గల స్వచ్ఛంధ సంస్థలు నుండి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా యందలి ప్రత్యేక అవసరాలు గల బాలల సంరక్షణలో అనుభవము ఉన్న స్వచ్ఛంధ సంస్థలు తమ స్వచ్ఛంధ సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, మూడు సంవత్సరముల ఆడిట్ రిపోర్ట్స్ సంస్థ యొక్క వివిధ ప్రతులతో ప్రతిపాదనలను జిల్లా స్త్రీ శిశు సంక్షమ, సాధికారత అధికారిణి కార్యాలయము, బి, బ్లాక్, రూమ్ నెంబర్ 505 - 506, పద్మావతి నిలయం, తిరుపతి కలెక్టరేట్ నందు 20వ తేది సాయంత్రం 5గంటల లోపు అందజేయవలసినిదిగా ఆ ప్రకటనలో తెలియజేశారు.

అంగన్‌వాడి కేంద్రంలో తల్లికి వందనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మండలంలోని ఎగువ వీధి, దిగువ వీధి అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్, సీడీపీఓ శాంతి దుర్గ ఆధ్వర్యంలో తల్లికి వందనం కార్యక్రమంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రి స్కూల్ పిల్లలతో వారి తల్లులకు నమస్కరించి పాద పూజ చేయించారు. అలానే తల్లులకు పిల్లలకు పోషకాలు వున్న ఆహారాలు ఇవ్వాలని, పరిశుభ్రత, ఫోన్‌కు దూరంగా, మంచి అలవాట్లు నేర్చుకొనేలా పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రేవతి, ఎఎన్‌కె మాధవి, అంగన్వాడీ కార్యకర్త వాణి, సుమతి, ఆశ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ చౌదరి కుటుంబానికి టిడిపి ప్రమాద బీమా

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం పరిధిలోని మామిడిమానుగడ్డ గ్రామానికి చెందిన కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి జనవరి 18వ తేదీన ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. రాకేష్ చౌదరి టిడిపి సభ్యత్వ నమోదు కార్డు ద్వారా కుటుంబసభ్యులు ప్రమాద భీమా నమోదు చేయించి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి 5 లక్షల ప్రమాద బీమా మంజూరు చేసింది. చెక్కును రాకేష్ చౌదరి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం అందించారు. అనంతరం రాకేష్ తల్లి, భార్య లను వారి కుటుంబ స్థితి గతులను అడిగి తేలుసుకున్నారు. ఏమైన అవసరమైతే మండల నాయకులను కానీ, నన్ను కానీ సంప్రదించాలని రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిరంతరం ఉండాలి

విశాలాంధ్ర-తిరుపతి: గంగ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారు లను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో జరుగు తున్న ఏర్పాట్లను శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ గంగ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. 12 వ తేదీ సాయంత్రం నుండి 14 వ తేదీ ఉదయం వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు పొంగళ్ళ పెట్టుకునేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు అందరూ ప్రశాంతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్ళాలని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా వాహనాలు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డీఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజి, తదితరులు ఉన్నారు.

ముగిసిన ఆరాధన మహోత్సవాలు

ఆలయం వద్ద అన్నప్రసాదాలు పంపిణి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట లోని జివిన్టి రోడ్ లో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం లో అంగరంగ వైభవముగా జరుగుతున్న 332వ ఆరాధన మహోత్సవములు శుక్రవారం ఘనంగా ముగి సాయి. మూడు రోజుల పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు, తిరుపతి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలలో భాగంగా చివరి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ మూలవిరాట్లకు ప్రత్యేక అభిషేకాలు చేసి పుష్పాలంకారణాలు చేశారు. హెూమాలు వేసి పూజలు చేశారు, మధ్యాహ్నం అందరికి అన్నప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చిట్టేటి పెరుమాళ్ సోదరు లతో పాటు, మాజీ మునిసిపల్ చైర్మన్ నూలేటి విజయలక్ష్మి, నూలేటి రమణయ్య దంపతులు, బట్టా సుబ్రహ్మణ్యం, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక గ్రామ సమీపంలోని రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి సమీపంలో చెన్నై వైపు వెళ్తుతున్న రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, రైల్వే పోలీసుల వివరాల మేరకు చెన్నై వైపు వెళ్తున్న సిల్చార్ కోయంబత్తూరు ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి సుమారు 34 నుంచి 36 మధ్య వయస్సు కలిగిన ప్రమాదశాత్తు జారి పడి తీవ్రంగా గాయపడ్డారు. అక్కడ గమనించిన స్థానికులు 108 కి ఫోన్ సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది చికిత్స నిమిత్తం గాయపడిన వ్యక్తిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడు వద్ద ఉన్న టికెట్ ఆధారంగా అస్సాం రాష్ట్ర కచార్ జిల్లాలోని సిల్చార్ ప్రాంతం నుంచి తమిళనాడు రాష్ట్రంలోని కట్పాడికి వెళ్తుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృత దేహానికి సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష.. రూ.3 లక్షల జరిమానా

తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షల జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహామూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 56/2018 కేసులో ఒక ముద్దాయి అరెస్టయ్యాడు. ఇతను తమిళనాడుకు చెందిన విజయకుమార్ కాగా, ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ నాగపట్ల ఈస్ట్ బీటు, తిరుపతి డివిజన్ లో పట్టుబడ్డాడు. ఈ కేసు విచారణ పూర్తి చేసుకోవడంతో గత నెల 22వ తేదీన న్యాయమూర్తి శిక్ష ఖరారు చేయగా, ఇతను కోర్టుకు హాజరు కాలేదు. దీంతో అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్ బీడబ్ల్యూ)ను జారీ చేశారు. పోలీసులు ఇతనిని పట్టుకుని, శుక్రవారం న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. న్యాయమూర్తి స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షల జరిమానాను ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు:: డీఎస్పీ

విశాలాంధ్ర-నాయుడుపేట: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టినా, వాటిని ఇతరులకు షేర్ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు హెచ్చరించారు. ఇలాంటి విషపూరిత పోస్టులు పెట్టిన వారి సమాచారం తెలిస్తే వెంటనే 112 నంబరుకు ఫోన్ లేదా 8099999977 వాట్సప్ చేయాలని ప్రకటనలో కోరారు.

బాల్య వివాహం వల్ల వారి

మానసిక ఎదుగుదలకు సంకెళ్లు వేసినట్లే

విశాలాంధ్ర- సత్యవేడు: బాల్య వివాహం చేయడం వల్ల వారి మానసిక ఎదుగుదలకు సంకెళ్లు వేసినట్లేనని సత్యవేడు మండలం నరసరాజు అగ్రహారం అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత పేర్కొన్నారు. శుక్రవారం నరసరాజు అగ్రహారం అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసంపై కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ బాల్య వివాహం చట్ట విరుద్ధమన్నారు. బాల్య వివాహం చేయడం వల్ల వారు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటు తనానికి గురవుతారన్నారు.అలాగే చిన్న వయసులోనే బాలికలకు వివాహం చేయడం వల్ల జన్మించే పిల్లలు కూడా ఆరోగ్యవంతంగా ఉండరన్నారు.ఈ నేపథ్యంలోనే కిషోర్ బాలికలు పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.ప్రధానంగా ఆకుకూరలు,కోడిగుడ్లు వంటి బలవర్ధకమైన ఆహారం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం రోస్లిన్, సచివాలయ మహిళా పోలీస్ చంద్రకళ,తల్లుల కమిటీ సభ్యురాలు శివగామి తదితరులు పాల్గొన్నారు.

ఐవోబి మేనేజర్‌గా అరుల్ దాసన్ బాధ్యతలు

విశాలాంధ్ర-రేణిగుంట: శుక్రవారం నాడు రేణిగుంటలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన అరుల్ దాస్ కు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో సర్పంచ్ నగేషు, మండల కో ఆప్షన్ మెంబర్ హసన్ సాహెబ్, తులసి రాజన్, సి హెచ్ విజయ్యు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్‌గా ఐఒబి బ్యాంకుతో తనకున్న అనుబంధాన్ని తెలిపారు. రేణిగుంట ఐఒబి బ్యాంకుకు గొప్ప పేరు ఉంద న్నారు. మన ఖాతాదారుల మద్దతుతో బ్యాంకును ప్రగతి పథంలో తేవాలని కోరారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్ ఏర్పాటు

దాత ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత వి సర్వం కుమార్.

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు వేలూరు జాతీయ రహదారి మండల కేంద్రం వద్ద ప్రమాదాలను నివారించేందుకు గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం దాత అయ్యన్ ఇంజనీరింగ్ వర్క్స్ సౌజన్యంతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్ల వద్ద భారీ గేట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బారికేడ్లను విరాళంగా అందించిన శరవణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసి జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొడుగు-చింతలేని గ్రామం

అందుబాటులో ప్రభుత్వ సేవలు అభివృద్ధివైపు అడుగులు

సొంత గ్రామములో అభివృద్ధి కురిపిస్తున్న శాసనసభ్యులు డాక్టర్ కె మురళీమోహన్.

ఆధార్ కేంద్రం ఆర్టీసీ బస్సు సర్వీస్ వాటర్ ప్లాంట్ సిసి రోడ్లు వంటి అభివృద్ధి పనులతో మారిన గొడుగుచింత రూపురేఖలు.

విశాలాంధ్ర-పూతలపట్టు:-పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం గొడుగు చింత గ్రామం ఇప్పుడు నిజంగా గొడుగు -చింతలేని గ్రామముగా మారుతుంది .ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడం అభివృద్ధి వైపు అడుగులు వేయడం వంటి కార్యక్రమాలు చక్క చక్క జరుగుతున్నాయి. అందులో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ మురళి మోహన్ స్వగ్రామంగా కావడంతో ఆయన ప్రత్యేక శ్రద్ధతో అనేక మౌలిక సదుపాయాలు ప్రజల కోసం సమకూర్చుతున్నారు. గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అవసరాలను గమనించిన ఎమ్మెల్యే ప్రభుత్వ మంజూరాలతోపాటు తన వ్యక్తిగత శ్రద్ధతో చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామానికి ఒక కొత్త రూపాన్ని తెచ్చి పెడుతుంది .ముఖ్యముగా ఆధార్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు .గతంలో ఆధార్ సేవల కోసం ప్రజలు దూరంగా ఉండే పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది దీనివల్ల ప్రయాణ ఖర్చులు సమయం మరియు శ్రమ భరించాల్సి వచ్చేది .ఈ నేపథ్యంలో గొడుగు చింతలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా కేవలం స్థానికులకే కాదు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఆధార్ అప్డేట్ చిరునామా మార్పులు వంటి సేవలు సులభముగా అందుతున్నాయి .ఇప్పటికే ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభించి గ్రామాన్ని చిత్తూర్ పట్టణముతో నేరుగా అనుసంధానించారు ఇది విద్యార్థులు ఉద్యోగులు, వృద్ధులు మహిళలు మరియు రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. సీసీ రోడ్లు స్మశానానికి ప్రత్యేక రహదారి మరియు వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు గ్రామ రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న పూతల పట్టుశాసనసభ్యులు డాక్టర్ కె.మురళీమోహన్ గారి సేవలను గ్రామస్తులు మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

పోలేరమ్మ జాతర హుండీ లెక్కింపు

రెండు రోజుల అమ్మవారి హుండీ ఆదాయం రికార్డు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ జాతర సందర్భంగా అమ్మవారి హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో 5,01,490 రూపాయలు వచ్చింది. రెండు రోజులనే అమ్మవారి హుండీ ఆదాయం లక్షలకు చేరింది. మంగళవారం రాత్రి నుంచి ప్రారంభం అయిన శ్రీ పోలేరమ్మ జాతర వేడుకలు బుధవారం రాత్రి తో ముగిసింది. గురువారం నాడు దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షణ లో అమ్మవారి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యనిర్వాహణ అధికారి రవి క్రిష్ణ మాట్లాడుతూ అమ్మవారి హుండీ లెక్కింపు జరిగింది అని నగదు రూపంలో 4,23,017 రూ... జాతర సందర్భంగా ప్రత్యేక దర్శనం కోసం రూ.100 టిక్కెట్స్ ద్వారా రూ.76,100 మరియు కానుకల రూపంలో రూ.2,373 వచ్చింది అని మొత్తం గా అమ్మవారి జాతర సందర్భంగా ప్రత్యేక హుండీ ఆదాయం రూ.5,01,490 వచ్చింది అని తెలిపారు. జాతర రెండు రోజుల క్రితం 50 రోజులకు గాను అమ్మవారి హుండీ లెక్కింపు జరగా 2లక్షల 29 వేల రూపాయలు వచ్చింది అంటే అమ్మవారి హుండీ ఆదాయం రోజు రోజుకు పెరిగి పోతుంది అని అమ్మవారి భక్తులు ఆనందనం వ్యక్తం చేస్తున్నారు.

గర్భిణీలు పోషకాహారాలను తీసుకోవాలి

విశాలాంధ్ర -గుడిపాల : గర్భిణీలు తప్పనిసరిగా పోషకాలు కలిగిన ఆహారంతో పాటు ఐరన్ కాల్షియం మాత్రలను తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాలని గుడిపాల పీహెచ్సీ వైద్య అధికారిని డాక్టర్ సంధ్య అన్నారు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గుడిపాల పీహెచ్సీ సందు హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు గర్భిణీలు పాటించవలసిన అంశాల గురించి వారికి వివరించారు కార్యక్రమంలో సిహెచ్ఓ బాల సూర్యనారాయణ హెల్త్ సూపర్వైజర్ విజయ ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గర్భిణీలు పాల్గొన్నారు.

"తాటి నుంజులతో యువత సంపద"

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం లో తాటి నుంజులు వ్యాపారంతో యువకులు డబ్బులు సంపాదించుకుంటున్నారు. తెలివుంటే బ్రతకడానికి సవా లక్ష మార్గాలు అని తెలుసుకున్న ఈ యువకులు వేసవికాలంలో చెట్ల నుండి తాటి నుంజులను తెచ్చి మండల కేంద్రంలో డజను వంద రూపాయలు చొప్పున అమ్ముతున్నారు. వీరు ప్రతి సంవత్సరం వారికి ఖర్చులకు సరిపడా డబ్బులను సంపాదించుకుం టున్నట్లు తమ తల్లిదండ్రులకు భారం కాకుండా తమ ఖర్చులకు సర్దుబాటు చేసుకోవడం హర్షించదగ్గ విషయం. తాటి నుంజులు క్యాన్సర్ కు విరుగుడుగా ఆయుర్వేదంలో తెలియజేస్తున్నారు కాబట్టి గిరాకీ ఎక్కువగానే ఉన్నది దీని కారణంతో మండల ప్రజలు తాటి నుంజులను బాగానే కొంటున్నారు.ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమ కాళ్ళపై తాము నిలబడినప్పుడు ఇతరులకు ఆదర్శప్రాయులవుతారు.

జాతీయ మానవ హక్కులు

జిల్లా సహాయ కార్యదర్శిగా పులి కంటి శ్రీను

విశాలాంధ్ర-పలమనేరు: జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా సహాయ కార్యదర్శిగా పెద్దపంజాణి మండలం చల్లా వారి పల్లి గ్రామానికి చెందిన పులి కంటి శ్రీనివాసులును ఎన్నిక చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి మునిరత్నం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేర్ పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు మణి అధ్యక్షతన నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి.మునిరత్నం మాట్లాడుతూ పులి కంటి శ్రీనివాసులు చదువుకున్న వ్యక్తిగా సమాజం పట్ల మంచి అనుభవం ఉన్న వ్యక్తి అని ప్రస్తుతం ప్రజల్లో ఉన్న అసమానతలను తొలగించి మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తారనే నమ్మకముతో ఎంపిక చేసామన్నారు. మానవ హక్కుల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సోమరాజు, చంద్రకళ, సరస్వతి, పార్థసారథి, గుర్రం సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ మానవ హక్కులు సంస్థలలో పనిచేయడానికి మంచి అనుభవం ఉన్న వ్యక్తులను మాత్రమే ఎన్నిక చేయగలుగుతామని, ప్రస్తుతం ఎంపికైన శ్రీనివాసులు జిల్లా సహాయ కార్యదర్శి గా ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. అదేవిధంగా పులికంటి శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకముతో మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిరంతరం ప్రజల కోసం పనిచేసి మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు.

స్కిల్ ఆఫ్ డిజిటల్‌పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-గంగవరం: మండలంలోని కల్లుపల్లి రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం రైతులకు స్కిల్ డిజిటల్ పై అవగాహన కార్ర్యమం నిర్వహించడం జరిగింది. స్మార్ట్ ఫోన్ ద్వారా వాతావరణం, డిజిటల్ పేమెంట్, యుపీఐ పేమెంట్, యాప్‌లు ఎలా వాడాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి ని రైతులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇంటి పట్టాలు ఇవ్వండి

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని ఆటోలో నడుపుతున్నటువంటి కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇవ్వాలని సొంత ఇల్లు నిర్మించాలని ఆటోల సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పెనుమూరు మండల కేంద్రంలోని రాములవారి గుడిలో ఆటో డ్రైవర్ల అందరూ సమావేశమై మాకు జీవనాధారం ఆటోలే కావున మా బ్రతుకులు దుర్భరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం మా మీద దయ ఉంచి మా కుటుంబాలకు రక్షణ కల్పించి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులకు ఆహ్వానం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నాయుడుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు నూతన రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. కొత్తరేషన్ కార్డులు, కార్డుల విభజన, కుటుంబ సభ్యులను చేర్చడం, తొలగించడం, రైస్కార్డు సరెండర్, తదితర సేవలను గ్రామ సచివాలయాల్లో అందిస్తున్నారని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిపిఐ(ఎం) కార్యదర్శికి అభినందన

విశాలాంధ్ర-తిరుపతి: సిపిఐ(ఎం) ఆల్ ఇండియా కార్యదర్శి ఎంఎ బేబీ తిరుపతికి వచ్చిన సందర్భంగా విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ డా. ఎన్.విశ్వనాథ్ రెడ్డి గారు మరియు ఎస్.వి డిజిటల్స్ ఛైర్మన్ మోహన్ రాజు ఆయనను కలవడం జరిగింది. ఈ సందర్భంలో వారు గౌరవప్రదంగా ఆహ్వానించి, తమ అభినందనలు తెలిపారు. సమాజంలో విద్య, సేవా కార్యక్రమాలు మరియు ప్రగతిశీల ఆలోచనలు కలిగిన ప్రముఖులను కలవడం ఎంతో సంతోషకరమని వారు పేర్కొన్నారు. బేబీ తమ ఆశయాలను వివరిస్తూ, యువతకు ప్రేరణ కలిగించేలా ప్రసంగించారు.

ప్రాణాలతో చెలగాటం!

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

విశాలాంధ్ర-నాయుడుపేట: ప్రమాదకరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో హడల్ ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లు పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు తొలగించాలి స్థానికులు డిమాండ్ నాయుడుపేట పట్టణంలో ఇళ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫర్లను వెంటనే తొలగించి మా ప్రాణాలను కాపాడండి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఎప్పుడు ప్రజలు తిరిగే ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫర్లు ప్రస్తుతం ప్రమాదకరం తయారు అయినాయి ఎప్పుడు ఏ ఘటన జరుగుతుందో అని బిక్క బిక్కు మంటూ ఉన్నం అని ఈ విషయం పై విద్యుత్ శాఖ అధికారులకు అనేక సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫర్లను వెంటనే వేరే ప్రాంతాలకు మార్చాలని ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక రాజగోపురం, ముస్లిం వీధి, గారిడివిధి, పడమటి వీధుల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫర్లో ప్రమాదకరం గా విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ పూర్తిగా దెబ్బతిన్న ఉన్నాయి అని అదే ప్రాంతంలో చుట్టూ పక్కల అనేక మంది నివాసాలలో పాటు ఒక ప్రవేట్ పాఠశాల తో నిత్యం అదే మార్గంలో వేలాది మంది ప్రజలు తిరుగుతుంటారు అని ఎప్పుడు ఈ విద్యుత్ ట్రాన్స్ ఫర్ వలన ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో కురిసిన ఉరుములు, మెరుపులతో కూడిన ఆకాల వర్షాలకు భయంతో ఇళ్లో బిక్కు బిక్కు మంటూ గడిపినాం అని ఎప్పుడో 10 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫర్మలు అని వాటికి కనీసం దెబ్బతిన్న వైర్లు కూడా మార్చకపోవడం తమని ఆందోళనకు గురి చేస్తున్నాయి అని ఆ ప్రాంతం వాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో విద్యుత్ శాఖ అధికారులు పట్టణం లో నూతన ట్రాన్స్ ఫర్మల తో పాటు కొన్ని చోట్ల మరమ్మతులకు గురైన వాటిని వేరే ప్రాంతాలకు మార్చినట్లు అదే విధంగా తమ ప్రాంతాలలో ప్రమాదకరం గా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫర్మలు తొలగించి వేరే ప్రాంతాలకు మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కూలీలు ఉపాధితో అభివృద్ధి చెందాలి:ఎంపిడివో

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కూలీలు ఉపాధి హామీ పనుల ద్వారా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పేర్కొన్నారు. మండలం లోని నీర్పాకోట పంచాయతీ లో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో ఎంపీడీవో మాట్లాడుతూ 10 మంది కూలీలు ఒక గ్రూప్ గా ఏర్పడి, ముగ్గురు కూలీలకు గడ్డపార,ముగ్గురికి కూలీలు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, నలుగురికి కూలీలు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందవచ్చు అన్నారు. వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు తో ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం పొంది ఆర్థికాభివృద్ధితో కుటుంబాన్ని మెరుగుపరుచుకోవచ్చున్నారు. రైతులు బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని భూగర్భ జలాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు.రైతులకు ఆరుతడి పంటలు పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి,సీతాఫలం,దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుందన్నారు.కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా రైతులను కోరారు.

పెద్దపంజాణి సహకార సంఘం బ్యాంక్ సీఈఓగా రామరాజు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: పెద్దపంజాణి మండల సహకార సంఘం సీఈవోగా రామరాజు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ సీఈఓ గా పనిచేసిన చంద్రశేఖర్ రామసముద్రం మండల సీఈవోగా బదిలీ పై వెళ్లారు ఈ సందర్భంగా సహకార సంఘం సీఈఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన రామరాజు మాట్లాడుతూ నేను గతంలో గ్రామసముద్రం మండల సీఈవోగా పనిచేస్తూ బదిలీపై మండలానికి వచ్చానని,సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు,రైతులు సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ వై.రమేష్,సీనియర్ ఇన్స్పెక్టర్ ఈ. రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి అభివృద్ధి ప్రదాత నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి అభివృద్ధి ప్రదాత నీదురుమల్లి జనార్దన్ రెడ్డి అని 14 వాటి కౌన్సిలర్ ఆది శంకరయ్య తెలిపారు వెంకటగిరిలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి బంగ్లాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి వర్యులు దివంగత నేత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నీవాళులు అర్పించినారు. అనంతరం దివంగత నేత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వెంకటగిరి కి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నేదురుమల్లి కుటుంబం చేసిన పనులు .9వ బెటాలియన్ .హ్యాండ్ లుమ్ టెక్నాలజీ వెంకటగిరిని మున్సిపాలిటి చేసినది.ఆదర్శ పాఠశాల కేంద్రీయ విద్యాలయ.నిమ్మ చీనీ పరిశోదన కేంద్రం .సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గురుకుల పాఠశాల .వెంకటగిరికి సిమెంట్ రోడ్లు వెంకటగిరి మున్సిపాలిటి నూతన భవన నిర్మాణం .పోలేరమ్మ గుడిని ఎండోమెంట్ చేసినది .వెంకటగిరి మెయిన్ కావల్య నాది పైనా నూతన వంతెన..వంటి ఎన్నో సేవలు వెంకటగిరి ప్రజలకు అందించారు.అదే బాటలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి తనయుడు, విద్యావంతుడు ,వెంకటగిరి నియోజక వర్గ వై. యస్. ఆర్. సి. పి. పార్టీ సమన్వయ కర్త , నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కూడా వెంకటగిరి ప్రజలకు సేవ చేయాలనే కృషి చేస్తున్నారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగుగా చేసినారు, హ్యాండ్ లుమ్ టెక్నాలజీ నుండి రాపూరు రోడ్డు టర్నింగ్ వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసినారు. సొంత ఖర్చులతో ఎన్నో మంచి కార్యక్రమాలు చేసినారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల లో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ని గెలిపించుకొంటే వెంకటగిరి కి పాలి టెక్నిక్ కళాశాల, మరియు నర్సింగ్ కళాశాల వంటివి తీసుకొని వచ్చి వెంకటగిరిని మరింతగా అభివృద్ధి చేస్తారు.

జిల్లా వ్యాప్తంగా పోలీసులు స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, నేతృత్వంలో జిల్లా అంతటా పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం రాత్రి ఈ స్పెషల్ డ్రైవ్‌లో జిల్లా లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జీ ల తనిఖీలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ తనిఖీలు చేశారు. స్వయంగా జిల్లా ఎస్పీ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొని పట్టణములోని రైల్వే స్టేషన్, బస్టాండ్ లను తనిఖీ చేసిన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతను మెరుగుపరిచేలా, నేరాల నియంత్రణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణకు దోహదపడేలా ఈ డ్రైవ్ ముఖ్యంగా అమలు చేయబడిందని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లు తమ పరిధిలో ఉన్న అనుమానిత ప్రాంతాలలో సోదాలు నిర్వహించమని. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రధానంగా వాహనాల తనిఖీలు, లాడ్జీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల పరిసరాలు, శివారు ప్రాంతాల్లో పోలీసు బలగాలు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను తనిఖీ చేసి, వారి గుర్తింపు వివరాలను నమోదు చేశారు. వాహనాలు, బైక్‌లు, కార్లు, ఆటోలు మొదలైన వాటిని ఆపి పరిశీలించడం జరిగిందని వివరించారు.లాడ్జీలలో నిర్ధారణ లేకుండా బస చేస్తున్న అతిథులు, రిజిస్ట్రేషన్ లేకుండా గదులు కేటాయించే వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక శక్తులు దాగి ఉండే అవకాశాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, కలెక్టర్

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం పాతపేటలో నెలవైన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారిని శుక్రవారం ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ మరియు జిల్లా కలెక్టర్ వారికి ఆలయ కమిటీ చైర్మన్ రవి చంద్రబాబు స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

శివయ్య సేవలో కర్నూలు కలెక్టరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని శుక్రవారం కర్నూలు కలెక్టరు డాక్టర్ పి.రంజిత్ బాషా దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రాయితీపై పాడి రైతులకు పశువుల దాణా

విశాలాంధ్ర-సత్యవేడు: పశువుల ఆరోగ్యం, ఉత్పత్తిని కాపాడా లన్న ఉద్దేశంతో ప్రభుత్వం పాడి రైతులకు సబ్సిడీ ధరలపై పశువుల దాణా సరఫరా చేస్తుందని సత్యవేడు మండలం ఇరుగుళం పశు వైద్యాధికారి డాక్టర్ దయాకర్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టి, అంగవికలలు, ఒంటరి మహిళలు, భూమిలేని నిరుపేద తెల్లరేషన్ కార్డు ఉన్న పాడి రైతులు అందరూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాయితీ పశు దాణాకు అర్హులన్నారు. 50 కేజీల పశువుల బ్యాగు 1110 రూపాయలు కాగా ఇందులో 50 శాతం సబ్సిడీ పోను పాడి రైతులు 555 రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. మూడు విడతలుగా 450 కిలోలు పశువుల దాణా పాడి రైతులకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వేసవి దృశ్య ప్రభుత్వం పశువులకు నాణ్యమైన సమీకృత దాణాను సబ్సిడీ ధరలపై పంపిణీ చేయనున్నట్టు ఆయన వివరించారు. పశువుల దాణా కోసం పశు వైద్యాధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

లబ్ధిదారులకు న్యాయం చేయాలి

చిత్తూరు ఎమ్మెల్యేకి సిపిఐ వినతి

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు మండలం, అనుపల్లి కొత్త లేఅవుట్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన 90 ఇళ్ల స్థలాల పట్టాలకు సర్వే చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం చిత్తూరు నియోజక వర్గంలో శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా దర్బార్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు పార్టీ సీనియర్ నాయకులు కె.మణి లు కలిసి వినతి పత్రం సమర్పించారు శాసనసభ్యులు స్పందిస్తూ మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సిపిఐ నేతలు తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఎస్సీ కార్పొరేషన్ సంబంధించి రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవడానికి నేడు మే 10 చివరి గడువు, అని అర్హత గల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు పై సంబంధిత అధికారులతో కలిసి వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందదల్చినవారు ఈ నెల 10వ తేది లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు మొత్తం 1267 యూనిట్ లు మంజూరయ్యాయని వీటి మొత్తం విలువ సుమారుగా 53 కోట్ల రూపాయలని ఇందులో సబ్సిడీ కింద సుమారుగా 21 కోట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మే 20వ తేది లోపు ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్సిడీ 1 లక్ష రూపాయల నుండి 8 లక్షల వరకు ఆయా స్కీమ్ లను బట్టి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చెన్నయ్య, ఎల్డిఎం విశ్వనాథరెడ్డి, వర్చువల్ విధానంలో బ్యాంకు అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి

- డాక్టర్ పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా నియోజకవర్గంలో ప్రజలకు త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని, బోర్లు, మోటార్లు రిపేర్లు ఉంటే చేయించాలని తెలిపారు. వాటర్ అందని గ్రామాలకు పైప్ లైన్లు వేయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడకూడదని అన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా నియోజకవర్గం లో మంజూరు అయిన ఎఫ్.డి.ఆర్ పనులను సాగు నీటి సంఘం అధ్యక్షులు ద్వారా త్వరగా పూర్తి చేయించాలని అన్నారు.

బోయకొండ గంగమ్మ అన్నదానానికి రూ.35 వేలు విరాళం

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలము, దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానమునకు నేడు అనగా శుక్రవారం వెంకట చలపతి పుష్పలత, థాణె వారు ఉచిత అన్నదనమునకు రూ. 25 వేలు, గోషాలకు రూ.10 వేలు విరాళముగా ఇచ్చియున్నారు. వీరికి దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం వీరికి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి తీర్థ ప్రసాదములు అందజేసి సత్కరించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైనిక సంక్షేమానికి 25 వేలు వితరణ

విశాలాంధ్ర-చిత్తూరు: దేశ రక్షణకై శ్రమిస్తున్న సైనికులకు మనోధైర్యాన్ని నింపేందుకు పలమనేరు శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం 25 వేల రూపాయలను వితరణగా అందజేశారు. శుక్రవారం జిల్లా సచివాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరకి ఈ చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాఘవులు, శ్రీ వాసవి ఆర్యవైశ్య గ్రూప్ సభ్యులు సురేంద్రబాబు శ్రీపురం సురేష్ కుమార్ లక్ష్మీపతి, వెల్ఫేర్ ఆర్గనైజర్ వినాయక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎస్‌కు ఎంపికైన సురేష్‌ను అభినందించిన రాకేష్ కిరణ్

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం సివిల్స్ లో ర్యాంకు సాధించి ఐఏఎస్ కు ఎంపికైన సురేష్‌ను ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. నారాయణవనం మండలం గోవిందప్ప నాయుడు కండ్రిగ చెందిన సురేష్ గత నెల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ఐఏఎస్ కు ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం గోవిందప్ప నాయుడు కండ్రిగ శివార్లో ఉన్న పడవేటమ్మ ఆలయంలో సురేష్ దంపతులు పొంగళ్ళు పెట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో టి రాకేష్ కిరణ్ వెంటనే పడవేటమ్మ ఆలయం వద్దకు చేరుకొని సురేష్ దంపతులను శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి అభినందించారు.తన సొంత మండలానికి చెందిన యువకుడు సురేష్ ఐ.ఏ.ఎస్ కు ఎంపిక కావడం తనకు గర్వంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడు ఉంటాయని రాకేష్ కిరణ్ అన్నారు ఈ కార్యక్రమంలో అశోక్, పీజీ బాబు, రాజగోపాల్, సర్పంచ్ మురళి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అంకితభావంతో పని చేయాలి

కాణిపాకం ఆలయ ఈవో

విశాలాంధ్ర-చిత్తూరు: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఆలయ ఈవో పెంచల కిషోర్ తెలిపారు. శుక్రవారం స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఆలయంలో పనిచేయు అన్ని విభాగాల అధిపతులు అర్చకులు, వేద పండితులు సిబ్బంది తో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ.వో మాట్లాడుతూ సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలి, భక్తులపట్ల మర్యాదతో ప్రవర్తించాలి, సిబ్బంది ఎవరైనా తెలిసిన వారు దర్శనార్థమై విచ్చేసిన వారికి దర్శనం టికెట్లు కచ్చితంగా తీసుకోవాలి, దర్శనం విషయాలలో ఎలాంటి అవకతవకలు జరిగినచో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే స్వామి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు దేవస్థానం నందు కల్పించవలసిన సౌకర్యములు, భక్తులు దాతల పట్ల సిబ్బంది ప్రవర్తించవలసిన విధి విధానములు గురించి వివరించారు. దేవస్థానమునకు ఆదాయవనరులు పెంచుకునే మార్గాలను ప్రతి ఒక్కరు సిబ్బంది దేవస్థానమునకు సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఈ.ఈ వెంకట నారాయణ, ఏఈఓ లు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు, అన్ని విభాగల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.